

మీ జీకే.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** ఈ ఏడాది ఏ మహానటుడి శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి? ఆయన నటించిన తొలి చలనచిత్రం ఏది?

**2** ప్రపంచ హరిత విప్లవ పితామహుడు నార్మన్ బోర్లాగ్ స్మారకంగా ఇచ్చే పురస్కారానికి ఏ భారతీయ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంపికయ్యారు?

**3** వన్‌డే క్రికెట్ పోటీల్లో భారత క్రికెట్ దిగ్గజం కపిల్‌దేవ్ తర్వాత 2500కు పైగా పరుగులు, 200 వికెట్లు సాధించిన రెండో ఆటగాడిగా ఎవరు రికార్డు సృష్టించారు?

**4** మధ్యప్రదేశ్‌లో నర్మదా తీరంలో సెప్టెంబర్ 21న ప్రారంభోత్సవం జరుపుకొన్న 'ఏకతా విగ్రహం' (స్టాట్యూ ఆఫ్ వన్‌నెస్) ఏ ప్రసిద్ధ ఆధ్యాత్మిక తత్త్వవేత్తకు సంబంధించింది? ఏ క్షేత్రంలో ఏర్పాటుచేశారు?

**5** సెప్టెంబర్ 16న ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల సాగునీటి రంగం వరప్రదాయిని పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా ఎక్కడ ప్రారంభోత్సవం జరుపుకొంది?

**6** ఆఫ్రికా ఖండం ఉత్తర భాగంలోని దేశం లిబియాను ఇటీవల ఓ తుఫాను గజగజ వణికించింది. దాని ధాటికి కొన్ని వేల మంది మృత్యువాత పడ్డారు. ఆ తుఫాను పేరేంటి? ఏ సముద్రంలో ఏర్పడింది?

**7** టైమ్ మ్యాగజైన్ 2023 సంవత్సరానికి ప్రపంచంలో వంద అత్యుత్తమ కంపెనీల జాబితా ప్రకటించింది. ఇందులో మైక్రోసాఫ్ట్ సంస్థ మొదటి స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?

**8** సింగపూర్‌లో ఇటీవల అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో 70.4 శాతం ఓట్లతో విజేతగా నిలిచి, ఆ దేశ 9వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన భారత సంతతి నాయకుడు, ఆర్థికవేత్త ఎవరు?

**9** తాజాగా నేషనల్ బ్యూరో ఆఫ్ యానిమల్ జెనెటిక్ రిసోర్సెస్ (ఎన్‌బీఏజీఆర్) రెండు రకాల నాటు గొర్రెలకు జన్యు వైవిధ్య గుర్తింపు ప్రకటించింది? అవి ఏ రకాలకు చెందినవి?

**10** హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సినిమా దిగ్గజం?




## జవాబులు

1. అక్కినేని నాగేశ్వరరావు, 1941లో విడుదలైన ధర్మపత్ని సినిమాలో బాలనటుడిగా.
2. స్వాతి నాయక్ (ఇంటర్నేషనల్ రైస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్)
3. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా
4. అద్వైత వేదాంతి ఆదిశంకరుల 108 అడుగుల బాలమూర్తి. జ్యోతిర్లింగ క్షేత్రం ఓంకారేశ్వర్‌లో.
5. నాగర్‌కర్నూలు జిల్లా నార్లాపూర్ దగ్గర
6. డానియెల్, మధ్యధరా సముద్రంలో ఏర్పడింది.
7. దేశీయ సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ (64వ స్థానంలో నిలిచింది.)
8. ధర్మన్ షణ్ముగరత్నం (66 ఏండ్లు)
9. నాగావళి, మాచర్ల
10. వార్నర్ బ్రదర్స్